బీసీ గురుకులాలకు భవనాలు నిర్మించాలి

నిర్మల్ అర్బన్, జనవరి 24: జిల్లాలో బీసీ గురుకులాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే శాశ్వత భవనాలు నిర్మించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లాలోని బీసీ గురుకులాలకు, వసతి గృహాలకు ఒక్కదానికి సైతం శాశ్వత భవనాలు లేవని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చొరవ చూపి శాశ్వత భవనాలనునిర్మించాలని ఆయన కోరారు.

క్రీడాపోటీలు

తానూర్, జనవరి, 24 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బుధవారం విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 26జనవరి గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులను అందజేయనున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులుతెలి పారు.

నీటి సరఫరాలో అంతరాయం

కడెం, జనవరి 24: మండలకేంద్రంలోని మిషన్ భగీరథ 23 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రం నుంచి రెండు రోజుల పాటు నీటి సరఫరాను నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ ఉప కార్యనిర్వాహణ అధికారి వెంకటరమ ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కడెం నుంచి ఖానాపూ ర్ నియోజకవర్గం పరిధిలోని కడెం, ఖానాపూర్, పెంబి, దస్తురాబాద్, జన్నారం మండలాల పరిధిలో ఈ నెల 25 వరకు నిర్వహణ పనుల కారణంగా నిలిపివేయనున్నట్లు తెలిపారు. కావున 5 మండలాల పరిధిలోని ప్రజ లు సహకరించాలని ఆయన కోరారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

నిర్మల్ టౌన్, జనవరి 24: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కార్యదర్శి నూనెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం నిర్మల్‌లో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల హామీలను నెరవేర్చడంలో భాగంగా ప్రజల హామీలను దరఖాస్తు రూపంలో స్వీకరించిందని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులురా జు పాల్గొన్నారు.

స్పీకర్‌ను కలిసిన నాయకులు

లక్ష్మణచాంద, జనవరి 24: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బుధవారం లక్ష్మణచాంద సర్పంచ్ సురకంటి ముత్యంరెడ్డి హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లక్ష్మణచాంద గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట నాయకులు అడ్వాల రమేశ్‌తది తరులుపా ల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

మాట్లాడుతున్న ఎస్సైశ్రీకా ంత్

లక్ష్మణచాంద, జనవరి 24: ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆటోడ్రైవర్‌లతో రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ డ్రైవర్ విధిగా డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలని సూచించారు. అలాగే వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను కలిగి ఉండాలని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఒకరి రిమాండ్

కుంటాల, జనవరి, 24 : మండల కేంద్రమైన కుంటాలలో డిసెంబర్ 29న ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఎస్ఐ మునిగెల హన్మండ్లు తెలిపిన ప్రకారం.. మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన జాదవ్ మంగీలాల్ మండల కేంద్రంలోని ఓ ఇంట్లో రూ.9 వేలు దొంగిలించి పారిపోయాడు. అయితే 9న బాధితులు దొంగతనం జరిగినట్టు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం విచారణ చేపట్టగా జాదవ్ మంగీలాల్ చోరీ చేసినట్టు గుర్తించారు. నిందితుడి నుంచి రూ. 6,050 లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కుతర లించినట్లు ఎస్ఐ తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- అజయ్ కుమార్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి
- ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

మాట్లాడుతున్న(ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్

సోన్: జ్యోతినివెలి గిస్తున్నఅద నపుకలె క్టర్ ఫైజన్ అహ్మద్

నిర్మల్ అర్బన్/నిర్మల్ టౌన్, జనవరి 24 : విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల జూనియర్ కళాశాలలో బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను న్యాయపోరాటంలో విజయం సాధించవచ్చని తెలిపారు. మహిళలు, చిన్నారులను వేధిస్తే చట్టం కఠిన శిక్షలను అమలు పరుస్తుందని, దాడులు జరిగినప్పుడు ఆల స్యం చేయకుండా ఫిర్యాదు చేయాలని వివరించారు. కార్యక్రమంలో కె. రాజలింగం, లింగాగౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ మోహన్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

● బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర ఫైజాన్ అహ్మద్ అన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అర్బన్ కేజీబీవీలో జాతీయ బాలిక దినోత్సవాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ పునర్నిర్మాణంలో దేశాభివృద్ధిలో విద్యార్థులు ముందుండి నడిపించినపుడే మన దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ సిద్ధ్మ పద్మ, సెక్టోరియల్ అధికారి శ్రీదేవి, సఖి సెంటర్ కోఆర్డినేటర్ మమత అధికారులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

● ఆడపిల్లను రక్షిద్దాం..చదివిద్దాం

దస్తురాబాద్, జనవరి 24 : ఆడపిల్లను రక్షిద్దాం..ఆడపిల్లను చదివిద్దాం అని కేజీబీవీ ఎస్‌వో తిరుమల అన్నారు. జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కేజీబీవీలో బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. బాలికలు చదువుల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

● బాలిక విద్యతోనే దేశాభివృద్ధి

నిర్మల్ అర్బన్, జనవరి 24 : బాలిక విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని ప్రముఖ సినీ నిర్మాత, నటుడు అభినవ్ సర్ధార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మంజులాపూర్‌లోని భగీరథ పాఠశాలలో బాలిక దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సాయన్న , ఉపాధ్యాయులు ఉన్నారు.

● మామడలో..

మామడ, జనవరి24: మండలంలోని న్యూసాంగ్వీ కస్తూర్బా బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఎస్‌సీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల,అంగన్‌వాడీ టీచర్లు ప్రవీణ, సాయిప్రియ, స్వరూప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● బాలికలంటే బరువు కాదు.. భరోసానివ్వాలి: అదనపు కలెక్టర్

సోన్, జనవరి 24: బాలికలంటే ఒకప్పుడు బరువు, బాధ్యతగా ఉండేదని ఇప్పుడు భరోసా ఏర్పడుతోందని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజన్ అహ్మద్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని సోన్ కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శాస్త్ర సాంకేతిక రంగం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో బాలికలు ఏ రంగంలో తీసిపోకుండా ముందుకెళ్లడం శుభపరిణామమన్నారు. దీనికి ప్రధాన కారణం చదువుకోవడమేనని తెలిపారు. ఆడ పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలను రూపొందించాయన్నారు. అనంతరం గతేడాది పదో తరగతిలో పది గ్రేడ్‌లు సాధించిన కేజీబీవీ విద్యార్థులకు రూ. 2వేల ఆర్థికసాయంతో పాటు మెమోంట్‌ను అందించారు. అంత కు ముందు విద్యార్థులు ప్రదర్శించిన కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి రమేశ్, పరీక్షల నిర్వహణాధికారి పద్మ, కేజీబీవీ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీదేవి, బాలల సంరక్షణాధికారి సగ్గం రాజు, సీడీపీవో నాగమణి, కేజీబీవీ పాఠశాలల ఎస్‌వోలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్: జిల్లా కేంద్రంలోనిపాఠ శాల విద్యార్థులకుస్వీట్లు పంపిణీ చేస్తున్నఅభి నవ్

దస్తురాబాద్: బాలికల దినోత్సవంలో ఎస్‌వో తిరుమల,ఉపాధ్యాయినిలు, విద్యార్థులు

అందరి సహకారంతో అభివృద్ధి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ఖైంసాటౌన్, జనవరి, 24 : అందరి సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. బుధవారం ఎంపీపీ రజాక్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, తమ సమస్యలను అధికారులకు, ఎమ్మెల్యేకు చెప్పారు. విద్యుత్‌శాఖ, మిషన్ భగీరథ ఏఈల పనిపట్ల సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. అధికారులు సమయపాలన పాటించి సకాలంలో విధులకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే హెచ్చరించారు. పెండింగ్ బిల్లులు అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. రైతుబంధు, రైతుబీమాకు రైతులు ఈ కేవైసీ, ఆధార్‌కార్డులో తప్పులు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. సిరాల, తిమ్మాపూర్, వానల్‌పాడ్, ఆయా గ్రామాల చెరువుల పున: నిర్మాణం, మరమ్మతుల పనులు త్వర లో ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. పట్టణంతో పాటు నియోజకవర్గంలో చదువుతున్న విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసవుతున్నారన్నారు. విద్యార్థులకు ప్రతి పాఠశాలకు ఎక్సైజ్ అధికారులు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టం గురించి వివరించాలన్నారు. 31న పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న సర్పంచ్‌లను ఎంపీపీ, కార్యాలయ సిబ్బంది పూలమాల శాలువాతో సన్మానించారు.

● దేగాంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం

మండలంలోని దేగాంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పవార్ అనుసూయ బాయి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడలతో మానసిక ప్రశాంతతో పాటు శారీరకంగా ధృడంగా ఉంటారన్నారు. మొదటి బహుమతి రూ. 30 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నర్సారెడ్డి, ఎంపీడీవో గోపాలకృష్ణా రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, ఎంపీవో మోజమ్ హుస్సేన్, నాయకులు సోలంకి భీంరావు, పండిత్‌రావు, సాంబ్లీ రమేశ్, మాజీ ఎంపీపీ రమణారావు, వెంగల్‌రావు, చందర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

- ప్లాట్ల కొనుగోలుదారుల వేడుకోలు

ముథోల్, జనవరి, 24 : మండలంలోని తరోడాలోని సర్వే నంబర్ 281 లో 2018 సంవత్సరంలో ఆర్మూర్‌కు చెందిన నరేశ్ గౌడ్, ఖైంసాకు చెందిన రహీం అక్రమంగా లే అవుట్‌లు లేని వెంచర్లు చేసి ఈ ప్లాట్‌లను మండలంలోని పిప్రి, తరోడా గ్రామస్తులకు తక్కువ ధరకు ఆశ చూపి ప్లాట్లను విక్రయించారు. తొలుత చేసిన మాటను కాదని మళ్లీ ఎక్కువ డబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని బాధితులకు చెప్పడంతో వారు ఆందోళనకు దిగారు. అంతేగాకుండా ఇదే ప్లాట్లను ఎక్కువ ధరకు అమ్ముకొని రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారని బాధితులు ఆరోపించారు. గతంలో తమ నుంచి ప్లాట్లు కొనుగోలు చేసినట్లు రశీదులను రాసిచ్చినట్లు తెలిపారు. మళ్లీ రిజిస్ట్రేషన్ చేయమని అడిగితే డబ్బులు ఎక్కువ కావాలని ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దీనిపై స్థానిక తహసీల్దార్‌కు కూడా వివరించినట్లు పేర్కొన్నారు. తమకు న్యాయం చేయకపోతే ఎంత దూరమైనా వెళతామని బాధితులు హెచ్చరించారు.

వెంచర్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులు

నచ్చన్ ఎల్లాపూర్‌లో డీపీవో పర్యటన

కడెం,జనవరి 24 : మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామ పంచాయతీలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారిణి శ్రీలత పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై ఆరా తీసి, గ్రామసభ, జనన మరణ, ఇంటి పన్నుల క్యాష్ బుక్, తదితర రికార్డులను పరిశీలించి తనిఖీ చేశారు. వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఆమె వెంట సర్పంచ్ బొడ్డు గంగన్న, కార్యదర్శి రమాదేవి, గ్రామస్తులు, పాల్గొన్నారు.

లక్ష్యం మేరకు పనులు పూర్తిచేస్తాం

నిర్మల్ టౌన్, జనవరి 24: జిల్లాలో జాతీయ గ్రామీణాభివృద్ధి పథకం ద్వారా నిర్దేశించిన లక్ష్యం మేరకు పనులు పూర్తి చేస్తామని డీఆర్‌డీవో విజయలక్ష్మి అన్నారు. బుధవారం డీఆర్‌డీవో కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్ సంఘం ఆధ్వర్యంలో రూ పొందించి న క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద ప్రతి కుటుంబానికి వంద రోజు ల పని కల్పిస్తామని తెలిపారు. మార్చి 31 వరకు పనులు పూర్తి చేయాలన్నారు. ఏపీడీ గోవింద్‌రావు, హెచ్‌ఆర్ మేనేజర్ సుధాకర్, సిబ్బంది శ్రీనివాస్, సందీప్, గంగప్రసాద్, రాజేశ్వ ర్, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో నమూనా ఎన్నికలు

నిర్మల్ అర్బన్, జనవరి 24 : ఎన్నికల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీమ్‌రావు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నమూనా ఎన్నికలను నిర్వహించారు. కొంతమంది విద్యార్థులు ఎన్నికల్లో పోటీ చేయగా, మరి కొంతమంది ఎన్నికల విధులను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత, ఎన్ని కల నిర్వహణ కోసం నమూనా ఎన్నికలను నిర్వహించామన్నారు. వైస్ ప్రిన్సిపాల్ అతీక్, అధ్యాపకులు పీ.జీరెడ్డి, నాగేశ్వర్, రవీందర్, ఆఫ్రిన్, మురళీధర్ పాల్గొన్నారు.

ఆటల పోటీలు

నిర్మల్ అర్బన్, జనవరి 24 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక విజయ ఉన్నత పాఠశాలలో పోషకులకు ఆటల పోటీలను బుధవారం నిర్వహించారు. పాఠశాల చైర్మన్ నల్ల ఇంద్రకరణ్ రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడారు. తల్లిదండ్రులకు ఈ క్రీడల ద్వారా తల్లిదండ్రులు జీవితంలో క్రీడా స్ఫూర్తి తో మెలగాలని ఆయన సూచించారు. జిల్లా ఒలింపిక్ కమిటీ చైర్మన్ అయ్యన్నగారి భూమయ్య, ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి కరస్పాండెంట్ నాగభూషణం తదితరులు ఉన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

● డీఎస్పీ గంగారెడ్డి

క్రీడాకారులనుప రిచయంచేసు కుంటున్నడీ ఎస్పీ

నిర్మల్ అర్బన్/నిర్మల్‌టౌన్, జనవరి 24 : యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. ఏబీవీపీ నిర్మల్ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్‌ల జయంతిని పురస్కరించుకొని యువజనోత్సవాల్లో భాగంగా చివరి రోజు బుధవారం నిర్వహించిన ఖోఖో, కబడ్డీ ముగింపు పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి సంఘాలు క్రీడాకారుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పురుషోత్తం, ఏబీవీపీ వర్కింగ్ కమిటీ మెంబర్ శివ, శశి, కొరిపెల్లి శ్రవణ్, సాయినాథ్, రఘు, దినేశ్, సాయి చరణ్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవోశ్రీని వాస్‌రావు

హాజరైనప ంచాయతీకా ర్యదర్శులు

తానూర్, జనవరి, 24 : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ గురువారం మండలంలోని అన్నిగ్రామాల్లో ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో ర్యాలీలు నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్త పడాలని సూచించారు. కార్యదర్శులు సమయ పాలన పాటించాలని సూచించారు. ఎంపీవో మోహన్‌సింగ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

కార్యకర్తలు అధైర్యపడొద్దు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

బైంసా, జనవరి, 24: కార్యకర్తలు అధైర్యపడొద్దని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో తానూర్ మండల బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి రానున్న పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బామ్ని రాజన్న, పోతా రెడ్డి, నారాయణరావు పటేల్, దిగంబర్, తానూర్ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

● లోకేశ్వరంలో..

లోకేశ్వరం, జనవరి, 24 : మండలంలోని పిప్రిలో బుధవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అధైర్యపడొద్దని, ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, ఎంపీపీ లలితా భోజన్న, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్‌రావు, సర్పంచ్‌లు ధార్వాడి కపిల్, సాయన్న, భీంరావు పటేల్, వెంకట్‌రావు, ముత్తాగౌడ్, నర్సయ్య, లక్ష్మణ్ పటేల్, దిగంబర్, ఉత్తం, ముత్తన్న, ఎంపీటీసీలు అనిల్, దత్తు పటేల్, గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

ఐఐటీ భువనేశ్వర్ సందర్శనకు వేదం విద్యార్థులు

ఐఐటీభువ నేశ్వర్‌స ందర్శనకుఎం పికైనవిద్యా ర్థులు

ఖైంసా, జనవరి, 24: ఐఐటీ భువనేశ్వర్ సందర్శనకు పట్టణంలోని వేదం పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు వేదం పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. ఐఐటీ భువనేశ్వర్ వారు యెస్టా పరీక్షలు నిర్వహించడంతో పాఠశాలలో సాయి, అక్షిత్, అధితి బియానీ, తన్మయి గౌడ్‌లు ఎంపికైనట్లు, అంతేగాకుండా ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులను అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో శివకృష్ణ

నర్సరీలను సిద్ధం చేయాలి

కుంటాల, జనవరి, 24 : పల్లె ప్రకృతి వనంలో భాగంగా చేపట్టే నర్సరీలను పకడ్బందీగా సిద్ధం చేయాలని డీఎల్‌పీవో శివకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన కుంటాలలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహమీ, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారు చేయాలని, ప్రతి గ్రామంలోని ఇంటి పన్నులను వేగవంతంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రతి 15 రోజులకోసారి గ్రామాల్లోని మంచినీటి ట్యాంకులను శుభ్రపర్చాలన్నారు. గ్రామాల్లో వైకుంఠ ధామం, పల్లె ప్రకృతి వనాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అప్క గజ్జారాం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో అబ్దుల్ రహీం, ఏపీవో నవీన్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన యువతకు ఉచిత శిక్షణ శిబిరం

పెంబి, జనవరి 24: హైదరాబాద్ టైగర్ కంజర్వేషన్ సోసైటీ (హెచ్‌వైటీఐసీఓఎస్) ఆధ్వర్యంలో మండలంలోని కోశగుట్టలో ఉచిత శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి గిరిజన యువకులకు బైక్ మెకానిక్, ఎలక్ట్రికల్, యువతులకు కుట్టుమిషన్, అల్లికలు నేర్పించనున్నట్లు పెంబి ఎఫ్‌ఆర్‌వో రామకృష్ణ తెలిపారు. బుధవారం మండలంలోని కోశగుట్టలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 3 నెలలు పాటు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మండలంలోని గిరిజన యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అలాగే వన్య ప్రాణులను వేటాడిన, అడవిలోని చెట్లను నరికినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఆర్‌వో ప్రతాప్ నాయక్, సర్పంచ్ ఆత్రం రాజు, పంచాయతీ కార్యదర్శి రమేశ్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయాణీకులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలి

బైంసా, జనవరి, 24: ఆర్టీసీ డ్రైవర్లు ఏకాగ్రతతో డ్రైవింగ్ చేస్తూ ప్రయాణీకులను సురక్షితంగా గమ్యానికి చేర్చాలని పట్టణ సీఐ రాజారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డ్రైవర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. అనంతరం డ్రైవర్‌లకు పువ్వులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అందులోనే హెల్త్‌క్యాంపు రూమ్, డ్రైవర్స్ కౌన్సిలింగ్ రూమ్‌ను ప్రారంభించారు. మంచి ప్రతిభ కనబరిచిన కండక్టర్లు శ్రీనివాస్, హన్మండ్లు, దేవిదాస్, డ్రైవర్లు రోహిదాస్, ఖయ్యూంలకు అవార్డులు అందించారు. ఇందులో డిపో మేనేజర్ అమృత, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీ

ఖానాపూర్ రూరల్, జనవరి 24: మండలంలోని పలు గ్రామాలకు చెందిన అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీవో సరిత, సూపర్‌వైజర్ శ్రీలత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లు తమ తమ అంగన్‌వాడీ కేంద్రాల్లో సమయపాలన పాటిస్తూ పిల్లలకు బోధించాలన్నారు. మండలంలోని రాజురాలోని బిల్లు నాయక్‌తండా, ఇంకరిగూడ, బావపూర్‌లోని దేశ్‌నాయక్‌తండా అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. పిల్లలకు మెనూ ప్రకారం భోజనంతో పాటు కోడి గుడ్లు ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆయా కేంద్రాల్లో రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లను అప్‌డేట్ చేసుకోవాలని వారు సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు పాల్